సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 10 జూలై 2024 పేజీలు 9


## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

▶▶ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ–పొన్నం ప్రభాకర్ ▶▶ అమ్మవారి కళ్యాణోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ▶▶ ఆలయ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేపట్టిన దేవాదాయ శాఖ అధికారులు

3లో





## ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా మంగళవారం ఉదయం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి వద్ద చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు .నిర్మాణ పనులకు సంబంధించి భూ సేకరణను వేగవంతం చేయాలని అందుకోసం సేకరించాల్సిన ఆస్తుల యజమానులకు టిడిఆర్ లేదా నగదు రూపంలో పరిహారం అందజేసే ప్రక్రియను ముమ్మరం చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి కోర్టు కేసులు ఏమున్నా వాటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం ఐఐటి జంక్షన్ లింగంపల్లి ఆర్ యు బి మజీద్ బండ పరిసరాలను కమిషనర్ ఆమ్రపాలి తనిఖీ చేశారు. జంక్షన్ల అభివృద్ధి ...ఫ్రీ లెఫ్ట్ ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సూచించారు .ట్రాఫిక్ సమస్యలు నెలకొనకుండా అధికారులు పలు విభాగాలతో సమన్వయం చేసుకుంటూ కూడళ్లను మరింతగా సుందరీకరించాలని అన్నారు . ఈ మేరకు కొత్త ప్రాజెక్టులకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ సూచించారు . మసీద్ బండ గచ్చిబౌలి రోడ్డు వరకు విస్తరణ కోసం చేపట్టిన పనులలో ...కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐటీ ప్రాంతంలో సుందరీకరణ పనులను ... రహదారి విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ కమీషనర్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , ఎస్ ఆర్ డిపిసిఈ దేవానంద్,ప్రాజెక్టు విభాగం అధికారులు ,ఇతర విభాగాలకు చెందిన అధికారులు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

### వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 125 గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ, డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే కె.పి.వివేకానందని కలిసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లాల్ సాహెబ్ గూడలో మునుపెన్నడూ లేనివిధంగా నీటి సరఫరా వారానికి ఒకసారి జరుగుతుందన్నారు. అదేవిధంగా డి.పోచంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి కనెక్షన్ లు అందించి నియోజకవర్గంలో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




## ఘనంగా లలితా కళాతోరణంలో టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు-రాష్ట్ర ప్రధాన కార్యదర్శిల ఆత్మీయ సన్మాన సభ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃటీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నూతన అధ్యక్షులు మారం జగదీశ్వర్,నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) గారికి హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం పబ్లిక్ గార్డెన్‌లోని లలితా కళాతోరణం ప్రాంగణంలో యావత్ జిల్లాల ఉద్యోగుల సమక్షంలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం అంబరాన్ని తాకింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దలు ప్రొ. కోదండరామ్,టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు,హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి జిల్లా, వేండ్చల్, వరంగల్, నిజావఙాబాద్, హనుమకొండ,కామారెడ్డి,వికారాబాద్ జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శి,కేంద్ర సంఘం కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్‌ను,డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీని గజ మాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా ప్రసంగించి, వాటి పరిష్కారంకోసం తాము ఆహర్నిశలు పాటుపడి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తగిన హామీ ఇచ్చారు.

## అంబర్‌పేట్ ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు,తగిన గౌరవం లభిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం అంబర్‌పేట్ ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి జీవితంలో రాణించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులు చదువును నామ్‌కే వాస్తేగా చదవవద్దని, చదువును ఎంతో ఇష్టంతో చదివితేనే,ఆ చదువే మిమ్మల్ని జీవితంలో ఉన్నత శిఖరాలను చేర్చుతుందన్నారు. తానుకూడ తెలంగాణ బిడ్డనేని, తాను మారుమూల గ్రామం మెట్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివానని,అనంతరం జగిత్యాల,కరీంనగర్,హైదరాబాద్ జిల్లాలో చదివి నేడు జిల్లా కలెక్టర్ అయ్యానని,మీరుకూడ తనలాగే బాగా చదివి ఈ స్థాయికి ఏదగాలని ఆయన ఆకాంక్షించారు. ఇష్టంతో చదివినప్పుడే,మంచి ర్యాంకులు సాధిస్తారని,భాషపై పట్టును సాధించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు,జిల్లా బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్‌లు ప్రత్యేకంగా విద్యార్థులతోకల్సి సామూహిక భోజనం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ పరిసరాలను పరిశీలించి,నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గృహ సంరక్షకురాలినిన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి జి. ఆశన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఒడి బియ్యం, బోనం సమర్పించిన కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29 డివిజన్ లోని పురాతన దేవాలయం చర్ల ఎల్లమ్మ తల్లి వారి ఆలయాన్ని మంగళవారం ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని అమ్మవారికి వడి బియ్యం, బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని అమ్మవారిని వేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, నాగరాజు యాదవ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ ప్రాధమిక పాఠశాలలో దేవి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థులకు ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహి పాల్ రెడ్డి నాయకులు, లక్ష్మి నారాయణ పటేల్, బేతాళ బాలరాజు కుమార స్వామి రాజు ఉపాధ్యాయులు సునీత ,లక్ష్మి ప్రసన్న, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌బాగ్‌లో అక్రమ నిర్మానాన్ని కూల్చివేసిన సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ అధికారులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃబల్దియా నిబంధనలకు వ్యతిరేకంగా శంకర్‌బాగ్‌లో జస్‌రాజ్ జైన్ అనే వ్యక్తి బహుళ అంతస్తును నిర్మించగా, ఈ విషయంపై స్థానికుంగానున్న వ్యక్తి మహ్మద్ సల్మాన్ హైకోర్టును ఆశ్రయించడంతో ఏట్టకేలకు న్యాయస్థానం అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయవల్సిందేనని బల్దియా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం బల్దియా సర్కిల్-14 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. సయుదుద్దీన్,సెక్షన్ ఆఫీసర్ ముఖేష్ సింగ్,సిబ్బందికల్సి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. గత కొంత కాలంగా టౌన్ ప్లానింగ్ అధికారులు కోర్టు తీర్పును ఇచ్చినప్పటికి,అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడంలో కాలయాపన చేసి,చివరికి బహుళ అంతస్థును కూల్చివేసింది. ముందు జాగ్రత చర్యగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండ బేగంబజార్ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## గతంలో మంజూరి అయిన, ప్రస్తుతం మంజురి ఇవ్వవలసిన అభివృద్ధి పనులకై వినతిపత్రం అందజేససిన కార్పొరేటర్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో గత ప్రభుత్వం లో మంజూరి ఇచ్చిన, ప్రస్తుతం మంజూరి ఇవ్వవలసిన అభివృద్ధి పనుల విషయం లో చొరవ చూపి సహకరించాలని ఆల్వాల్,134డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను కలసి మంగళవారం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె పాలు విషయాలను ఆయనకు విజ్ఞాపన పత్రం ద్వారా వివరించారు. ఆల్వాల్ సర్కిల్ 134 అల్వాల్ డివిజన్ లో పాలు సనస్యలను ఆయన ముందుంచారు. సి. సి. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, విధికుక్కల నియంత్రణ, స్థానికంగా ఉన్న చెరువు కుంటాల్లో పెరిగిన గుర్రావును దెక్కను తొలగించడం వంటి అనేక సమస్యలను ఆయనకు విన్నవించారు. గతంలో లో మంజూరి అయిన అనేక పనులు అసంపూర్ణంగా ఉన్నాయని, సత్వరం ఆయా పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరి చేసి పనులను త్వరిత గట్టిన ఔర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు. నూతనంగా దివిహన్ లో అనేక సమస్యలు కాలనీ లలో నెలకిని ఉన్నాయని, సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి, అవసరమగు నిధులను మంజూరి ఇప్పించాలని విజ్ఞాపన పత్రం ద్వారా ఆమె కోరారు.

## భక్తులకు ఆశీర్వాదాలు అందజేసిన మహంత్ శ్రీ అమృత్‌దాస్‌జీ ఖాకీ మహరాజ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్ న్యూస్ః బేగంబజార్ మర్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీ జగన్నాథ్ మఠం ఖాకీ ఆఖాడాలో సాకేత్‌వాసి శ్రీశ్రీ 1008 శ్రీమహంత్ జయదేవ్‌దాస్‌జీ మహరాజ్ కృపచే, శ్రీజగన్నాథస్వామి రథోత్సవ ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా మఠం మహరాజ్ శ్రీ108 బ్రహ్మర్షి బాలయోగి మహంత్ శ్రీ అమృత్‌దాస్‌జీ ఖాకీ మహరాజ్ ప్రత్యేకంగా రథోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భక్తులందరు మఠంవద్ద ప్రతిష్టించిన రథోత్సవంలో ప్రతిష్టించిన శ్రీజగన్నాథస్వామి విగ్రహాలకు భక్తులందరు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాహినాయత్‌గంజ్ పోలీసులు భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

చార్మినార్, మేజర్ న్యూస్:పురానాపూల్ ఎస్వీ నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ లోని పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు బదిలీల మీద వేరే పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజాకుమారి, బస్తీ ప్రజలు మంగళవారం నాడు ఘనంగా శాలువాలతో సన్మానించి బహూమతులను ప్రధానం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ లో తెలుగు పండితులు డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ కు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) శాలిబండ బాలికోన్నత పాఠశాల కు,పిఈటి శ్రీనివాస్ కు చాదర్ ఘాట్ 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా,బబిత హిందీ టీచర్ కు స్కూల్ అసిస్టెంట్ ( హిందీ) గా పదోన్నతులు పొందారు.బదిలీపై సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు అశోక్ బాబు, బయోలజీ సుచరిత వెళ్ళారు.కొత్తగా బయోలజీ జ్యోతి,పిఈటి కవిత, తెలుగు కు వెంకుబాయి వచ్చారు.గొల్లకిడికి ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పదోన్నతుల పై వెళ్ళిన టీచర్స్ కు, బదిలీల పై వచ్చిన టీచర్స్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి




పద్మజాకుమారి గారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితం లో పదోన్నతులు, బదిలీలు సాధారణమేనని ఉపాధ్యాయులు ఎక్కడ ఉద్యోగం చేసిన విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.ఉపాధ్యాయులు ప్రద్యుమ్న రెడ్డి, బల్వంత్ రెడ్డి,కౌసర్ ఫాతిమా, జూనియర్ అసిస్టెంట్ మోహినుద్దీన్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో వీడ్కోలు పలికారు స్వాగతం పలికారు.

# అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం







సిటీబ్యూరో,అమీర్‌పేట్,మేజర్‌న్యూస్ః అమీర్‌పేట్‌లోని చారిత్రాత్మకమైన బల్కపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పరిసరాలు వేలాది మంది భక్తులతో క్రిక్కిరిసిపోయి,పెద్ద జాతరను తలపించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ప్రత్యేకంగా అమ్మవారి ఆలయానికి విచ్చేసి,శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ఎంతో వైభవంగా సాగిందని, ఈసారికూడ అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి పొనన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ అమ్మవారి దయవల్ల ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఉండేందుకు అమ్మవారు కనికరించాలన్నారు. కళ్యాణానికి ఉదయంనుంచే భక్తులు భారీగా తరలివచ్చారని,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా రాష్ఘ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికూడ విచ్చేసి,అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమీషనర్ హన్మంత్‌రావు,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,బల్కంపేట ఏల్లమ్మ దేవాలయం ఈ.ఓ. రాష్ట్ర స్థాయి బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు,నగర పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పరిసరాల్లో నగర పోలీస్ కమీషనర్ కె. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూనని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని కోలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ నుంచి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి కోలన్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని అన్నారు. సత్వరమే సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని స్థానికులకు హామీ ఇచ్చారు.

## గీతం అధ్యాపకుడికి డిఆర్డివో పరిశోధనా ప్రాజెక్టు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.దుర్గా భాస్కర్ యమజాలకి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో)లోని డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (డీఎఫ్ఎఎం) ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.'ఎన్-మిథెల్ పాలీ-5 వినెల్డ్ టెట్రాజోల్ ఎనర్జిటిక్ బెండర్ ను కలిగి ఉన్న ఆక్సిరేన్ యొక్క సింథటిక్ మార్గం అభివృద్ధి' పేరిట చేపడుతున్న ఈ పరిశోధన ప్రాజెక్టు 30 నెలల వ్యవధిలో పూర్తిచేయాలని డీఎఫ్ఎఎం వర్గాలు స్పష్టీరించినట్టు తెలిపారు. డీఆర్డీవో ఇండస్ట్రీ అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (డీఐఎ-సీవోఈ) యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పథకం కింద ఈ పరిశోధనకు గాను రూ.42.90 లక్షల గ్రాంటును మంజూరు చేశారని, డాక్టర్ దుర్గా భాస్కర్ ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా వ్యవహరిస్తారన్నారు.ఎమ్మెస్సీ(ఆర్గానిక్ కెమిస్ట్రీ )లో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణతతో పాటు ఒక ఏడాది అనుభవం ఉన్న వారు ఈ ప్రాజెక్టులో ప్రాజెక్టు అసోసియేట్ (పీఏ)గా పనిచేయవచ్చని, వారికి నెలకు రూ.31 వేలతో పాటు ఇంటి అద్దెతో ఫెలోషిప్ లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం డాక్టర్ దుర్గా భాస్కర్ ను 94927 17834లో సంప్రదించాలని, లేదా %ఎఋఋయిఖశ్రీఏస్త్రఋఎ.వంబ% కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు. డీఆర్డీవో నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ దుర్గా భాస్కర్ ను గీతం హైదరబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వృద్ధుల సాధికారత కోసం సహృదయా ఎంపవరింగ్ : కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్







అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ రామారావు నగర్ లో ఈ రోజు కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ గారి చేతుల మీదుగా యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ వారు నిర్మించిన సహృదయా ఎంపవరింగ్ సీనియర్ సిటిజన్ ఫర్ ఏ హెల్తియర్ అండ్ హాపీయర్ లైఫ్ క్లబ్ -1 ను ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఇటువంటి కార్యక్రమాన్ని అల్లాపూర్ డివిజన్ లో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైనదని, వృద్ధుల సాధికారత కోసం కేంద్రంగా, శారీరక శ్రేయస్సును మెరుగుపరచడానికి స్థిరమైన ఆరోగ్య కార్యక్రమాలు, రెగ్యులర్ స్క్రీనింగ్ మరియు ఆరోగ్యం %ఆ% పోషకాహార అక్షరాస్యత, స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలోని యోగా మరియు డ్యాన్స్ సెషన్‌లు, ప్రాథమిక చలనశీలత వ్యాయామాల మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సామాజిక పరస్పర చర్య సులభతరం చేసుకోవాలి మరియు సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థలను బలోపేతం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ టీమ్ సభ్యులు, కూకట్పల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, రామ్ రెడ్డి, ఇస్మాయిల్, అమరేందర్, శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణకుమారి ఇక లేరు...

ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃసమాజసేవకుడు అరిగపూడి విజయకుమార్ సతీమణి అరిగపూడి కృష్ణకుమారి(64) సోమవారం అకాలమరణం పొందారు. నగరానికి చెందిన పలు కళాసంస్థలు, కళాకారులు కృష్ణకుమారి మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. విజయకుమార్‌తో కలసి కృష్ణకుమారి కూడా సమాజసేవలో విశేష కృషిచేసారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, AT HAYATH NAGAR, R.R. DISTRICT
O.S.NO. 510 of 2024
BETWEEN:
Smt. P. Devaki and others ...PLAINTIFFS
AND
I. N.Lohith Reddy
2. All concerned .... DEFENDANTS
To
All Concerned
Whereas the plaintiffs herein have filed the above suit against you for declaration of legal heirs for-the suit schedule property. You are hereby summoned to appear in this court in person or by a Pleader duly Instructed and able to answer all material questions relating to the suit or who shall, he accompanied by some person able to answer all such questions on the 09th day of August, 2024 at 10-30 a.m., to answer the claim and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your Defence and to produce on the said day all documents in your possession or power upon which you base your Defence. Take notice that in default of your appearance, the suit will be heard and determined in your absence.
SCHEDULE " A" PROPERTY
All that Open plot bearing No. 156, Southern Part, admeasuring 120 sq. Yards or 100.3 sq. Mtrs, in Sy.No. 182/A, situated at DREEM CITY, 2nd phase(part), Gold Lines, in Tharamathipet Village & Gram Panchayat, Hayath nagar Mandal, (presently Abdullapurmet Mandal ), Ranga Reddy District and bounded as follows: NORTH: Plot No. 156 northern part SOUTH : Plot No. 155 EAST: 30" wide road WEST: Plot No. 146
SCHEDULE "B" PROPERTY
All that Open plot Unit No. HGL-327 North part, admeasuring area 240 sq. Yards, or 200.66 sq. Mtrs, (H-Phase), in Sy.No. 492, Dream city-II ( sagar block), at Raipole Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District and bounded as follows: NORTH:Unit No. HGL-326, SOUTH:Unit No. HGL-327, EAST:33 FT wide road WEST: Unit No. HGL-324 part
SCHEDULE "C" PROPERTY
All that Open plot Unit No. NGL-250 ( middle part) admeasuring 240 sq. Yards or 200.66 mtrs, in N-phase, Sy.No. 255/A, Dream City-II, Sagar Block, Situated at Naganpally Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District under the Grampanchayath of Naganpally , under SRO, Ibrahimpatnam and bounded as follows: NORTH: Unit No. NGL-250 north part SOUTH" Unit No. NGL-250 south part EAST: Unit No. NGL- 249 part WEST" 50" wide road
// BY ORDER OF THE COURT//
Sd/- V. RAM REDDY
ADVOCATE PH.No. 9848037804

## 'కొమ్మినేని' దంపతులకు ఘన సత్కారం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః 'శ్రీశ్రీనివాసం భజే'-పుస్తకపరిచయ మహోత్సవం త్యాగరాయగానసభలో జరిగింది. డా.కొమ్మినేని సత్యనారాయణ, కే.విజయలక్ష్మి దంపతులకు సత్కారం జరిగింది. జీవనసాఫల్యపురస్కారం ప్రదానం చేసారు. విజయ్ హెల్త్‌కేర్, విజయనర్సింగ్ కాలేజీ సంస్థల వ్యవస్థాపకులుగా కొమ్మినేని దంపతులు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కీర్తించారు.ఈ కార్యక్రమాన్ని డా.కేతరాజు కామేశ్వరరావు, కేతరాజువరలక్ష్మిలు నిర్వహించారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## 'అన్వేషణ' 12న..ఆవిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో డా.తూరుప మల్లారెడ్డి సాహిత్యవ్యాసాలు 'అన్వేషణ'పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో ఈనెల 12న సా.6గం.లకు నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా డా.నందిని సిధారెడ్డి హాజరవుతున్నారు. డా.నాళేశ్వరం శంకరం, డా.వీ.శంకర్, డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.మామిడి హరిక్రిష్ణ, బైసదేవదాసులు అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు నిర్వాహకులు కందుకూరి శ్రీరాములు, బెల్లంకొండ సంపత్‌కుమార్‌లు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## స్వరనీరాజనం...బాలగాంధర్వం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమీ బాల గాంధర్వం ఆధ్వర్యంలో రవీంద్రభాతిలో సాహితీమూర్తులకు స్వరనీరాజనం-కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి, మామిడి హరిక్రిష్ణ.పీవీ సాయిబాబా,, ఉదయశంకర్ హాజరయ్యారు. డా.తిరుమల శ్రీనివాసాచార్య, డా.వోలేటి, సుధామ,డా.సి.భవానీదేవి,,మధుసూదన్,కామేశ్వర్,శ్రీమతి నరేష్‌దాసురాజు, నరసింహారెడ్డి అహ్లువాలియా,రాంకి షన్ రాఖీ,డా.వరాడుంగుంల భాస్కరశర్మ,,వారణాసి నాగలక్ష్మి, ,డా.వై.రామకృష్ణా,కలగ కృష్ణమోహన్,చిమ్మపూడి శ్రీరామమూర్తిలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

## ★ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వైద్యాధికారులను ఆదేశించారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, బస్తీ దవాఖాన లను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం అస్పత్రికి వచ్చే రోగుల సంఖ్యపై ఆరా తీశారు. అసుపత్రిలో రోగులను అడిగి యోగక్షేమాలు తెలుసుకున్నారు. షుగర్ తదితర బ్లెడ్ టెస్టులు చేసి పాసిటీవ్ వచ్చిన వారికి మాత్రలను అందించాలని ఆదేశించారు. రోగుల పోన్ నంబర్లు తీసుకుని ఆసుపత్రికి రానివారికి పోన్ చేసి మందులు తీసుకోవాలని తెలపాలని సూచించారు. వైద్యాధికారులు రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో డెలివరీలను పెంచాలని, బ్లడ్ టెస్టు, షుగర్ టెస్టులే కాకుండా మిగతా టెస్టులను చేయడానికి ల్యాబ్‌ను ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలందించినప్పుడే ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందనితెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో తీరుగుతూ ఉపాధ్యాయుల బోధన ఏలా ఉందని విద్యార్థులను అడగగా అర్థమయ్యేలా చెబుతున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన అందిస్తున్నామని ప్రాధానో పాధ్యయులు అజామోహినుద్దీన్ కలెక్టర్‌కు తెలిపారు. కాసేపు విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలంటూ అల్‌ది బెస్ట్ చెప్పారు కలెక్టర్. పాఠశాలో వాటర్, బాత్రూంలు సరిగి లేవని విద్యార్థులు కలేక్టర్‌కు చెప్పగా వెంటనే వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, కార్పోరేటర్లు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

ప్రభుత్వ భూములు పరిశీలించిన కలెక్టర్....

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ప్రభుత్వ భూములను కాప్ర మండల తాహసిల్దార్ సుచరితతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు. ప్రభుత్వ భూమి గం కూడా కబ్జా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్రమంగా అనుమతి లేకుండా పేపర్ లే అవుట్‌పై విక్రయాలు జరుపుతున్న వారి వివరాలు సేకరించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటివారైనా సరే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అమ్మి అమాయకులను మోసం చేయవద్దని, అదేవిధంగా కబ్జాలకు పాల్పడతామంటే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.







# నిరుద్యోగులతో విద్యార్థులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అర్.కృష్ణయ్య




సోమాజిగూడ/మేజర్ న్యూస్:విద్యార్థి, నిరుద్యోగులతో చర్చలు జరిపి, ప్రభుత్వం వాటిని తక్షణమే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించ వలసి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో నిరుద్యోగులకు మద్దతుగా విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా, విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అశోక్ నగర్ క్రాస్ రోడ్స్ లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ..ఇప్పుడెందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే.. జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని అన్నారు. జులై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ కుల, ప్రజా, విద్యార్థి సంఘాలకు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. అయితే..నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి వారి సమస్యల పరిష్కారంపట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రభుత్వం తలుచుకుంటే.. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడం అసాధ్యం కాదన్న ఆయన..కేసీఆర్ ప్రభుత్వం ఒక్క జీవోతో 45 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టెట్ ఫలితాల తర్వాత వెంటనే డిఎస్సీకి నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించిన ఆయన..విద్యార్థులకు ప్రిపేర్ అయ్యే సమయం కూడా ఇవ్వకపోవడం సరైంది దురదృష్టకరం అన్నారు. జీవో 46 రద్దుపై వేసిన కమిటీ రిపోర్టు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. మేధావుల కమిటీ, చర్చల పేరుతో నిరుద్యోగుల పోరాటంలోకి మధ్యవర్తులను పంపించి, ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర జరుగుతోందని బీసీ జనసభ అధ్యక్షుడు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షులు రాజారాం యాదవ్ ఆరోపించారు. కేవలం ప్రత్యక్ష పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచినప్పుడే విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యకు పరిస్కారం దొరుకుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంచనతో రోడ్లపైకి వచ్చిన విద్యార్థి, నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడొద్దని కోరారు. ప్రభుత్వం దిగొచ్చి డిమాండ్లను నెరవేర్చేంత వరకు బీసీ జనసభ, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని రాజారాం యాదవ్ ప్రకటించారు. ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టిన కోదండరాంరెడ్డిలాంటి కుహన మేధావులు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రాజారాం యాదవ్ ప్రశ్నించారు. మన బిడ్డల ఉద్యోగాల కోసం ఈ నెల 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయాలని వివిధ కుల, బీసీ, ప్రజా, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొ.గాలి వినోద్ కుమార్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, ప్రముఖ అడ్వొకేట్, బీసీ సంఘం మహిళా నాయకురాలు శారదా గౌడ్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంకోటి ముదిరాజ్, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, బీసీ రిజర్వేషన్ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ ఎల్చాల దత్తాత్రేయ, ఓయూ జేఏసీ నాయకులు లింగం శాలివాహన, రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, పలువురు విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# 14న శైలజామిత్ర 'వష్టి' కథలు ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ సాహితీవేత్త శైలజామిత్ర రచించిన 'వష్టి'కథాసంపుటి ఆవిష్కరణ ఈనెల 14న ఉదయం 10గం.లకు త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు. లేఖిని -రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత సయ్యద్ సలీం హాజరవుతున్నారు. కళాజనార్ధనమూర్తి, డా.ఆలూరి విజయలక్ష్మి, అత్తలూరి విజయలక్ష్మి, సత్యమిత్ర (కృతిస్వీకర్త), కస్తూరి అలివేణి, కే.సరస్వతి, షామీర్ జానకీదేవి-సాహితీవేత్తలు అతిథులుగా హాజరవుతున్నారు. వీణమునిపల్లి,కుసుమ ఉప్పలపాటి,హనిష పాల్గొంటున్నారు. ఈమేరకు రచయిత్రి శైలజామిత్ర ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# నూతన సిసి రోడ్ పనులను సందర్శించిన ఎమ్మెల్యే బల్లాల



హైదరాబాద్ మేజర్ న్యూస్ :మలక్‌పేట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ లోని రెడ్డి కాలనీ నుండి బాడీ గార్డ్ లేన్ వరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బల్లాల నూతన సీసీ రోడ్డు పనులను పూర్తిగా సందర్శించడం జరిగింది. ఓల్డ్ మలక్పేట్ డివిజన్ ప్రజలతో సమావేశమై డివిజన్ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండి సైఫ్ ఉద్దీన్ షాఫీ స్థానిక ప్రజలు ఎంఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్





నిజాంపేట్ మేజర్ న్యూస్ :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు, ఎస్.ఈ సత్యనారాయణ, హెచ్ఎండిఏ అధికారులతో మంగళవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, అనుసంధ కల్వర్టు, రోడ్ విస్తరణ పనులు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం హెచ్ఎండిఏ అధికారులతో కలిసి బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులను అలాగే అంగారా హోటల్ వద్ద నూతన కల్వర్టు ఏర్పాటు, ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లింక్ నిర్మాణాలు వంటి పనుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, కాసాని సుధాకర్ ముదిరాజ్, ఎన్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాసా సైన్స్ సెటిల్‌మెంట్‌లో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు

## అంతర్జాతీయ పోటీలలో వనస్థలిపురం శ్రీ చైతన్య ప్రతిభ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రతిష్టాత్మకమైన స్పేస్ సెటిల్మెంట్ పోటీలలో వనస్థలిపురం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభా పాఠవాలను చూపారు. ఈ సందర్భంగా వనస్థలిపురం శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విధ్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి మగళగౌరి, ఎజిఎం బి. సతీష్‌కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి అన్ని రంగాల్లో రాణించే విధంగా శ్రీ చైతన్యలో విద్యా బోదన సాగుతుందని, దీనికి శ్రీ చైతన్య విద్యార్థులు సాధించిన ప్రగతే నిదర్శనమన్నారు. పాఠశాలకు చెంది. శ్రీ వాత్సవ నిశ్చల్, ఎస్. సాత్విక, కట్టా సుప్రజా భువన రావు, ఉషాకిరణ్ అనే విద్యార్థులు అంతర్జాతీయ నాసా కార్యక్రమంలో పాల్గొన్నారని, వీరు ప్రత్యేకమైనటువంటి అంతర్యాన్ అనే విభాగంలో తమ ప్రణాళికను పరిశోధనలు కొనసాగించి తమ ప్రతిభను చాటారు. వీరిలో ఉషాకిరణ్ భువనరావు అమెరికాకు వెళ్లి అక్కడ నాసా ప్రముఖుల్ని కలిసిఅనేకమైటువంటి విషయాలను గూర్చి తెలుసుకున్నారు. అంతర్జాతీయ వేదికపై బహుమతుల్ని గెల్చుకున్నారు. ప్రపంచవ్యాప్తమైన విద్యార్థులను అంతరిక్ష స్థావరాల కోసం ప్రతిపాదనలను రూపొందించడానికి ప్రోత్సహించేది ప్రపంచవ్యాప్తంగా ఎందరో విద్యార్థులు పాల్గొనగా శ్రీ చైతన్య వనస్థలిపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏ.జి.యం సతీష్, ఆర్.ఐ. వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దిల్‌సుఖ్‌నగర్ కో ఆర్డినేటర్ పుల్లారావు, రఘువంశీ, జితేందర్, ప్రిన్సిపాల్ మంగళగౌరి, డీన్ మహేష్, సి. బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, క్యాంపస్ ఇన్‌చార్జ్ మల్లేష్, నాసా ఇన్‌చార్జ్ కాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.,

# ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు జర్నలిస్టులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పేది లేదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి , హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం బషీర్ బాగ్, సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (%ఎఖజీ%) ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మెన్
కె.శ్రీనివాస్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా మీడియా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, అంకితభావంతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి , వాటిని పరిష్కరించడంలో మీడియాది ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. గ్రేటర్

- జర్నలిస్టులకు ఇచ్చిన మాట తప్పం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో హెచ్.యూ.జే తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే న్యాయం జరుగుతుందన్నారు. అక్రిడేషన్ , హెల్త్ కార్డ్స్ , ఇండ్ల స్థలాల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ మెమోరియల్ అవార్డ్ స్మారక పురస్కారాన్ని సీనియర్ జర్నలిస్ట్ , ఐజేయు కార్యదర్శి వై నరేందర్ రెడ్డి కు ప్రధానం చేశారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి , టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన
కె.విరాహత్ అలీలతో పాటు, కార్యదర్శి వి.యాదగిరి , కోశాధికారి వెంకట్ రెడ్డి , కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని కిరణ్ కుమార్ , టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్ , అనిల్ , గౌస్ మోహినుద్దీన్ తదితరులను మంత్రి పొన్నం సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ , ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్ , ఐజేయు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ , హెచ్.యూ.జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్ , ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి , తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు , వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ దేవాలయంలో ఘనంగా శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవ మహోత్సవం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానము నందు వేంచేసి యున్న శ్రీ జగన్నాధ స్వామి ఆలయములో మంగళవారం త్రిదండి శ్రీ భక్తి సౌరభ్ మహారాజ్ ఆధ్వర్యములో సుప్రభాత సేవ, ఆరాధన, హారతి, మంత్ర పుష్పం అనంతరం శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారితో పాటుగా ఆలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్తలు చాతిరి మధు సాగర్, చేగొని సురేష్ గౌడ్, చీర తిరుమలేశ్, మేక సురేందర్ రెడ్డి, బబ్బూరి ఆనంద్ గౌడ్, బిళ్ళకంటి కిరణ్ కుమార్ మరియు ఆలయ అర్చక సిబ్బంది పాల్గొనగా, భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

## ఇందిరా పార్క్ ధర్నాకు తరలిన మహిళా మోర్చా శ్రేణులు



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలపై బిజెపి ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నాకు హిమాయత్ నగర్ మహిళా మోర్చా నాయకులు మంగళవారం తరలి వెళ్లారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలను నట్టేట ముంచిందన్నారు. తులం బంగారం, విద్యార్థులకు స్కూటీ, రూ 500 కే గ్యాస్ వంటి హామీలను ఇంతవరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అన్ని హామీలు నెరవేరుస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా హామీలపై నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పటం ఖాయమని మహిళా మోర్చా నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మజ, మాధవి, మనీలా, శాంతి, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి

### జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ కలిసి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి అల్లాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.
1. సున్నం చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, 2.డివిజన్ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేయాలని, 3. కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని, 4. ఫుట్ పాత్ లు నిర్మించాలని, 5. సిసి రోడ్లు నిర్మించాలని, 6. హిందూ స్మశాన వాటిక, ముస్లిం స్మశాన వాటిక లలో, అధునాతన వసతులతో కూడుకున్నటువంటి అభివృద్ధి చేయాలని 7. గాయత్రి నగర్ ఇండోర్ షటిల్ కోర్ట్ స్టేడియంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, 8. సర్వే నంబర్ 18 కు కాంపౌండ్ వాల్ నిర్మించాలని, పలు అభివృద్ధి పనులను మరియు పెండింగ్లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.



## మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

### గచ్చిబౌలిలో కార్పొరేటర్,ఉపకమిషనర్‌లతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,యూబీడి డిప్యూటీ డైరెక్టర్ అనిల్, మేనేజర్ విక్రమ్ చంద్ర లతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి కాలనీలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ట్రెజరర్ కైలాష్, జాయింట్ సెక్రెటరీ హనుమంత్ రావు, సైద రెడ్డి, సురేందర్, నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రమణ,వెంకట కృష్ణ రెడ్డి, అవధాని, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి , సీనియర్ నాయకులు, జంగయ్య యాదవ్,సత్యనారాయణ,శేఖర్,ప్రసాద్, సునీల్, రాజు,యాదయ్య, శ్రీను, నర్సింగ్ రావు,నగేష్,కాలనీ వాసులు, కార్యకర్తలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లుట్లకు జ్యోతిష రత్న పురస్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కెపీహెచ్బీ కాలనీ కి చెందిన ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి నెల్లుట్ల వేణు గోపాలరావు కి జ్యోతిష్య రత్న అవార్డు ప్రదానం జరిగింది. ఈ నెల 07 వ తేదీన హబ్సిగూడ లోని కినారా గ్రాండ్ లో జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భగా పలువురు వక్తలు జ్యోతిష్య విభాగంలో నెల్లుట్ల సేవలను కొనియాడారు. విశ్వ జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, పుచ్చా శ్రీనివాస రావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, ఎల్ ఎస్ సిద్ధాంతి, పెండ్యాల సూర్యం శర్మ తదితరలు పాల్గొన్నారు.

## తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రంలో అరవై శాతం జనాభా ఉన్న వెనుకబడిన తరగతుల వారు ఇప్పటికి అధికారానికి దూరంగానే ఉన్నారని, బీసీ ల హక్కుల కోసం ఇంకా పోరాటం చేయాల్సిన పరిస్థితే ఉందని తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం నూతన అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సంఘం నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రతాని రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా జె. వెంకటేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షుడిగా కొండ దేవయ్య పటేల్, రెండు తెలుగు రాష్ట్రాల కౌన్సిల్ అధ్యక్షుడిగా కొవ్వూరి భాస్కర్ రావు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాని మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అగ్రపీఠం బీసీ లదే ఐనా, బీసీ ల హక్కుల కోసం నేటికీ అడుక్కోవాల్సిన దుస్థితి మారలేదన్నారు. బీసీ ల సాధికారత కోసం, సంఘం ఆశయాలను నెరవేర్చటం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేముల తిరుమల దేవి,గురు రాజ్, వెంకటేష్,సముద్ర,శివ కుమార్, మహేందర్,పలువురు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. సర్కిల్‌లోని మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. అయ్యప్ప సొసైటీలో మంగళవారం పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. పిల్లర్లను తొలగించటంతో పాటు స్లాబ్‌లను నేలమట్టం చేసారు. కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో పెద్ద ఎత్తున యంత్రాలతో తెల్లవారు జాము నుంచే అక్రమ కట్టడాలను పూర్తి స్థాయిలో కూల్చివేశారు. అనుమతుల్లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తథ్యమని అధికారులు స్పష్టం చేశారు. గడచిన వారం రోజులుగా అయ్యప్ప సొసైటీలో ఈ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కొన్ని నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నప్పుడే వాటిని కూల్చివేస్తున్నారు. ఏండ్ల తరబడి ఇక్కడ అక్రమ కట్టడాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి.వాటిపై అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించటంతో అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.లిఖానామెట్ లో సర్వే ఆఫ్ ఇండియాలో ఇండియాలో ఓపెన్ ప్లాట్, అయ్యప్ప. సొసైటీలో పలు ప్లాట్ నంబర్ లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ఇకపై ఎటువంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, కూల్చి వేతలను వేగవంతం చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

# నగరంలో డెంగ్యూ వ్యాధి నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రాష్ట్ర మున్సిపల్ పట్టనాభివృది శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్ ఆదేశాల మేరకు మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కేంద్ర కార్యాలయం 7వ అంతస్తులో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్. పద్మజ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్.రాంబాబు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి లో డెంగ్యూ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శానిటేషన్ మెడికల్ ఆఫీసర్లు, డిప్యూటీ డి ఇ లు, సీనియర్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ లతో కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్.రాంబాబు మాట్లాడుతూ... డెంగ్యూ నియంత్రణ పద్ధతులు పిపిటి ద్వారా వివరించడం జరిగింది.

ఈ సమావేశంలో డెంగ్యూ నియంత్రణ కార్యాచరణ ప్రణాళిక పై సూచనలు చేశారు. 1. ప్రతి శుక్రవారం మరియు శనివారం పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ నియంత్రణ మీద అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపట్టాలి.

2. పాఠశాల పిల్లలకు ఎగ్జిబిషన్‌తో పాటు దోమల వల్ల వచ్చే వ్యాధులు మరియు వాటి నివారణ గురించి వివరించడానికి బయాలజీ టీచర్లకు అవగాహన కల్పించాలి. 3. డెంగ్యూ మరియు దాని లక్షణాలైనటువంటి ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గడం మరియు దద్దుర్లు గురించి పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించడం. 4. ప్రతి శుక్రవారం కాలనీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి వాటిని ఇంటి సభ్యులతో తొలగిస్తూ వారికి అవగాహన కల్పించడం. 5. దోమల ద్వారా వ్యాపించే వ్యాధిపై అవగాహన కల్పించడం కోసం ప్రజలకు పెద్ద మొత్తంలో మొబైల్ ద్వారా సందేశాలు పంపాలి. 6. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ టీమ్ లీడర్ గా వ్యవహరిస్తూ సీనియర్ మరియు జూనియర్ ఎంటమాలజిస్ట్ సమన్వయంతో దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి కీలకంగా వ్యవహరిస్తారు. 7. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌లతో పాటు డిసీలు/ఏఎంఓ హెచ్‌ఎస్/ ఎస్ఇఎస్ /ఏ ఈ లతో అన్ని జోనల్ కార్యాలయాల్లో వారానికోసారి సమావేశాలు నిర్వహించాలి. 8. డెంగ్యూ కేసులను నియంత్రించడానికి డిప్యూటీ కమీషనర్ మరియు ఏ ఎంఓహెచ్ సర్కిల్ స్థాయిలో నాయకత్వం వహించాలి. 9. నగర్ వ్యాప్తంగా ఏ ఎం ఓ హెచ్ లు 5000 మంది వాలంటీర్‌లను నియమించి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో అవగాహన



కల్పించడానికి సరైన శిక్షణ ఇవ్వాలి.

10. ప్రతి బస్తీలో దవాఖాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవగాహనకు సంబంధించిన చార్ట్‌లను ప్రదర్శించాలి.

11. డెంగ్యూ కేసుల స్థితిని తెలుసుకోవడానికి జెడ్సి లు/ డిసిలు/ డిఎంఓలు/సబ్ యూనిట్ ఆఫీసర్లు/ ఏఎంఓ హెచ్ లు/ఎస్ఈలు బస్తీ దవాఖానలను సందర్శించాలి.

12. జోన్ వారీగా డెంగ్యూ కార్యాచరణ ప్రణాళికను జోనల్ స్థాయిలో ఉన్నటువంటి డిసిలు/ఏ ఎం ఓ హెచ్/ఎస్ఈ లతో తయారు చేయాలి.

13. డిసిలు/ ఏ ఎంఓహెచ్ఎస్ మరియు ఎస్ ఈ లు డెంగ్యూ వ్యాధి వచ్చినటువంటి ఇళ్లను సందర్శించి, ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలి.

14. డిసిలు సీనియర్ ఎంటమాలజిస్ట్ ల సమన్వయంతో ఏ ఎల్ ఓ , ఐఇసి %ఒ% ఫాగింగ్‌పై దృష్టి సారించి అన్ని హాట్ స్పాట్‌లు, మరియు డెంగ్యూ వచ్చినటువంటి ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి.

15. అన్ని డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చినటువంటి ఇళ్లలో కనీసం 30 నుండి 50 ఇళ్లలో పైరథ్రమ్ రసాయనంను పిచికారీ చేయాలి.

16. అన్ని కాలనీలలో డెంగ్యూ నియంత్రణ అవగాహన కార్యకలాపాలను నిర్వహించి, ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించి, ప్రతి వ్యక్తికి కరపత్రాలు పంపిణీ చేసి మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి వివరించాలి.

17. అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కానందున, డెంగ్యూ మరియు దాని లక్షణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి.

18. జిహెచ్ఎంసి ఆన్‌లైన్, మై జిహెచ్ఎంసి యాప్, ఇ-మెయిల్స , ట్విట్టర్ ,సాధారణ ప్రజలు, కార్పొరేటర్లు మరియు వి.ఐ.పిలు మొదలైన వాటి ద్వారా స్వీకరించే అన్ని దోమల ఫిర్యాదులను ప్రతిరోజూ హాజరు కావాలి.

19. ఏ ఎంఓహెచ్ లు లార్విసైడ్స్ మరియు అడల్టిసైడ్స్ కలిపే విధానంను తెలుసుకొని వీటిని దోమలు మరియు దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు ఉపయోగించాలి.

పారిశుద్ధ్య బృందం చేయు కార్యకలాపాలు:

ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం, ఇతర పరిశుభ్రమైన ప్రదేశాలను తనిఖీ చేసి ఇంటి యజమానులు ద్వారా అమలు చేయాలి.

వైద్య బృందం కార్యకలాపాలు:

ఇంటి సభ్యులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలి.

యు సి డి బృందం కార్యకలాపాలు :

ఇంటెన్సివ్ ఐఈసి కార్యకలాపాలు చేపట్టి, ఇంటర్ పర్సనల్ కమ్యూనికేషన్ మోడ్ మరియు SLFs ద్వారా మెటీరియల్ ను అందించాలి.

# కింగ్ కోఠిలో మధ్య వయస్కుడి మృతదేహం లభ్యం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోటి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఫుట్పాత్ పై మధ్య వయస్కుడి మృతదేహాన్ని నారాయణగూడ పోలీసులు మంగళవారం ఉదయం గుర్తించారు. అడ్మిన్ ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కానిస్టేబుల్ సాయి కుమార్ తో కలిసి తాను స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉదయం 11: 45 గంటల ప్రాంతంలో డయల్ 100 నుంచి కాల్ వచ్చిందన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఫుట్పాత్ పై ఓ గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని అసిఫ్ తెలిపాడన్నారు. వెంటనే తాము ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా 40 నుంచి 45 సంవత్సరాల వయసున్న వ్యక్తి చనిపోయి ఉన్నట్లు గుర్తించామన్నారు. అతని కుడి చేతి పై మారియట్ అని రాసి ఉన్న టాటూను గుర్తించామన్నారు. హిందువుగా భావిస్తున్న తాను అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండవచ్చునని తెలిపారు. పరీక్షల కోసం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించామన్నారు. కేసు రిజిష్టర్ చేసి తదుపరి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించామని ఎస్సై తెలిపారు.



# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐఎస్ సదన్ డివిజన్ లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీలో మంగళవారం నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ జంగల్ శ్వేత మధుకర్ రెడ్డి చేతుల మీదికి ప్రారంభించడం జరిగింది. సి సి రోడ్డు పనులను నాణ్యత ప్రణాళికతో చేపట్టాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి కాంట్రాక్టర్ ను సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి, జితేందర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న హృదయాన్ని కాపాడటంలో కమ్యూనిటీ సంఘీభావం యొక్క శక్తి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లా నడిబొడ్డున, అచంచలమైన స్థిరత్వం మరియు అపరిమితమైన సమాజ స్ఫూర్తి యొక్క కథ 9 ఏళ్ల బాలిక, ఎస్ కె సానియా ప్రయాణం ద్వారా ఆవిష్కరించబడింది. రెండు నెలల క్రితం, ఆమె పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మనిషి బలహీనంగా మారటంతో పాటుగా శరీరం నీలంగా మారిందిబీ ఆమె స్థితి , నైపుణ్యం కలిగిన రాతి కార్మికుడైన ఆమె తండ్రి మరియు గృహిణిగా జీవనం సాగిస్తున్న ఆమె తల్లి యొక్క ముఖాలలో ఆందోళనకు కారణమైనది. ఆమె గుండెకు తక్షణ వైద్య సహాయం అవసరం కావటం తో ఆమెను హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. చిన్నారికి కలిగిన కష్టాన్ని తీర్చటానికి కుటుంబం శ్రమిస్తుంటే, మొత్తం సమాజం ఆమె పక్షాన నిలబడేందుకు సిద్ధమైంది.

వైద్య ప్రపంచంలో అతి క్లిష్టమైన సందర్భాలలో కూడా చిరు ఆశే ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది. వైద్యులు ఆమెను క్షుణ్ణంగా పరీక్షించి, అత్యంత క్లిష్టమైన ఫోంటాన్ ప్రక్రియను చేయాల్సి ఉంటుందని సూచించారు. దాదాపు 12 లక్షల రూపాయల ఖర్చుతో కూడిన ఈ చికిత్స చేయించటం ఆ కుటుంబానికి అసాధ్యం. ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ (%బూఎఖీ%) ఇక్కడ వారికి ఆశాకిరణంగా ఉద్భవించింది, సానియా కు మద్దతు అందించాల్సిందిగా చాలా మంది దాతలను అది సంప్రదించింది. ఈ ప్రక్రియలో, సంఘం తమ గొంతును కలిపింది, క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమం ద్వారా నిధులను సేకరించింది, ఇది ఒక పట్టణం యొక్క సామూహిక హృదయ స్పందనకు నిదర్శనం. సంజన అనే దయగల శ్రేయోభిలాషి కూడా సానియాకు ఉదారంగా సహకారం అందించారు. సమాజ సంఘీభావం మరియు కరుణ యొక్క అపరిమితమైన సామర్థ్యానికి నిదర్శనంగా ఈ కేసు నిలుస్తుంది. ఒక ఉమ్మడి ప్రయోజనం కోసం ముందుకు రావటం ద్వారా అపరిచితులు సైతం స్నేహితులుగా మారటం తో, సానియా సమస్యకు తగిన పరిష్కారం లభించటం ప్రారంభమైంది.

ఆపరేషన్ రోజున, సానియా బలహీనమైన గుండెకు అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియను నిర్వహించడానికి వైద్యులు కృషి చేశారు. వైద్యుల నైపుణ్యం మరియు బాలిక యొక్క స్థిరత్వం కారణంగా ఆపరేషన్ విజయవంతమైంది. సానియా మరియు ఆమె కుటుంబ సభ్యులు చాలా సంతోషించారు. వారు వైద్యులు, %బూఎఖీ% మరియు దాతలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. కోలుకున్న తర్వాత, సానియా ఇంటికి తిరిగి వచ్చింది, క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లడం ప్రారంభించింది మరియు తన తమ్ముడితో సంతోషంగా ఆడుకుంటుంది.

సానియా కథ, మతపరమైన సంఘీభావం యొక్క అపరిమితమైన సామర్థ్యానికి మరియు ఒక చిన్న హృదయాన్ని రక్షించడంలో మానవ దయ యొక్క శక్తికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచిపోతుంది.

# తమిళనాడు తరహా లో రెండు తెలుగు రాష్ట్రాలు నీట్‌ను వొదిలించుకోవాలి.. బిపుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు

సైఫాబాథ్,మెజర్ న్యూస్. ప్రభుత్వం నిర్లక్ష్యం కారంగానే నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజిజరిగిందని సాక్షాత్తు దేశ అత్యున్నత న్యాయస్థానం తప్పు పట్టడం సిగ్గు చేటని భారత జాతీయ లోక్ దళ్ (ఓం ప్రకాష్ చౌ తాల)పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, పుల్లూరు వెంకట రాలేశ్వర్ రావు విమర్చించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూతమిళనాడు రాష్టం తర హాలోనే అసెంబ్లీ తీర్మానం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు నీట్ నుండి వై దోలాగాలని డిమాండ్ చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ కారణం గా ఎన్నో ఆశలు పెట్టుకున్న విద్యార్థుల జీవితాలతో కేద్రం చెలగాటం ఆడిందని మండిపడ్డారు. 2024 నీట్ పరీక్ష ను తక్షణమే రద్దు చేయాలనీ, ఎం సెట్ గా ఉన్న వైద్య అర్హత పరీక్ష ను నీట్ గా మార్చిన మోడీ ప్రభుత్వం 10సంవత్సరాలనుండి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, ఉపాధి ప్రజలకు పూర్తి ఉచితంగాఅందించాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## న్యూయార్క్‌లోని యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ప్రాతినిధ్యం వహించడానికి గ్రీన్ స్కిల్స్ అకాడమీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 1యం1బి (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ఫౌండేషన్, తెలంగాణకు చెందిన 1యం1బి గ్రీన్ స్కిల్స్ అకాడమీ నుండి ఐదుగురు యువ ఆవిష్కర్తలను ఎంపిక చేసింది. వారు ప్రపంచ వేదికపైకి ప్రవేశించి, ఈ డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక 8వ వార్షిక 1యం1బి యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరవుతారు. హైదరాబాద్‌లో జరిగిన గ్రీన్ స్కిల్స్ అకాడమీ - లెవరేజింగ్ ఏఐ గ్రాండ్ ఫినాలేలో ఐదుగురు యువ ఆవిష్కర్తల విజేతలను ప్రకటించారు.

ఐదు నెలల నాయకత్వ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల శిక్షణ తర్వాత, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 200 మంది ఫైనలిస్టుల పోటీలో యువ ఆవిష్కర్తలు ఎంపికయ్యారు. ఐదు గురు విజేతలు మీత్ కుమార్ షా (వయస్సు 22), విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ నుండి అతని ప్రాజెక్ట్-అప్నాఇంటర్వ్యూ క్రాకర్‌బి నారాయణం భవ్య (వయస్సు 20) మల్లా రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, హైదరాబాద్ నుండి ఆమె ప్రాజెక్ట్-మ్యానిఫెస్టింగ్ మ్యాన్‌హోల్స్‌బి నిర్మల్ టౌన్‌లోని దీక్షా డిగ్రీ కళాశాల నుండి మనల్ మునీర్ (వయస్సు 21) తన ప్రాజెక్ట్ ఇంటెల్లెక్స్టా కోసంబి హైదరాబాద్‌లోని మల్లా రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్‌కి చెందిన పెమ్మసాని లిఖిత చౌదరి (వయస్సు 18) టెక్ వాసలియు ప్రాజెక్ట్ కోసం మరియు హైదరాబాద్‌లోని మల్లా రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ నుండి సత్యవతి కోలపల్లి (వయస్సు 19) తన ప్రాజెక్ట్ - నారు పోషణ కోసం.ఈ సంవత్సరం ప్రారంభంలో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ తెలంగాణ, 1యం1బి (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) సహకారంతో భారతదేశపు మొట్టమొదటి 1యం1బి గ్రీన్ స్కిల్స్ అకాడమీని ప్రారంభించింది. పర్యావరణ వ్యవస్థ భాగస్వాములైన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), టి-హబ్ %d% టి-వర్క్స్ ద్వారా తెలంగాణలోని కళాశాల యువతలో గ్రీన్ స్కిల్స్‌ను వేగవంతం చేయడం ఈ చొరవ లక్ష్యం. ఈ కార్యక్రమం 18%-%22 సంవత్సరాల వయస్సు గల యువకులలో ఇప్పటికే ఉన్న నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడింది తద్వారా వారికి సైద్ధాంతిక పరిజ్ఞానం మరియు గ్రీన్ స్కిల్స్, సస్టైనబిలిటీ మరియు %ాగ×%లో అనుభవాన్ని అందించడం. 1యం1బి గ్రీన్ స్కిల్స్ లెర్నింగ్ పాత్‌ను ఉపయోగించుకోవడం ద్వారా, ఈ అకాడమీ యువకులకు అవసరమైన గ్రీన్ స్కిల్స్‌తో సాధికారతను అందించడమే కాకుండా గ్రీన్ ఎకానమీ ఉపాధి అవకాశాలకు కీలకమైన అనుసంధానాలను ఏర్పరుస్తుంది. 2030 నాటికి తెలంగాణ నుంచి 10 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ ఐటీ శాఖ మంత్రి వ్యాఖ్యానిస్తూ, "1యం1బి గ్రీన్ స్కిల్స్ అకాడమీ యువతపై దాని ప్రభావం చూపుతూ, ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సుస్థిర అభివృద్ధిని పెంపొందించడానికి తెలంగాణ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. మన రాష్ట్రంలోని అకాడమీ కేంద్రం మన యువతకు అవసరమైన హరిత నైపుణ్యాలను సమకూర్చే దిశగా మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది" అని అన్నారు. 1యం1బి వ్యవస్థాపకుడు మరియు చీఫ్ మెంటార్ మానవ్ సుబోధ్ మాట్లాడుతూ, "1యం1బి గ్రీన్ స్కిల్ అకాడమీ ప్రోగ్రామ్ యొక్క మొదటి ఎడిషన్‌లో పాల్గొనేవారి సంఖ్యను చూసి మేము ప్రేరేపించబడ్డాము. తెలంగాణ యువత కొన్ని నెలల్లో కష్టపడి అద్భుతమైన ప్రాజెక్టులను అందించారు. మేము ప్రస్తుతానికి టాప్ 5 విద్యార్థులను షార్ట్‌లిస్ట్ చేసాము మరియు రాబోయే కొద్ది నెలల్లో మరో 5 మంది విద్యార్థులను ఎంపిక చేస్తాము. 1యం1బి గ్రీన్ స్కిల్స్ అకాడమీ తెలంగాణ యువత నైపుణ్యం సాధించడానికి మరియు భారతదేశపు గ్రీన్ వర్క్‌ఫోర్స్‌లో చేరడానికి సిద్ధంగా ఉండటానికి ఒక పెద్ద అవకాశం మరియు వేదిక అని నేను నమ్ముతున్నాను. భారతదేశంలో గ్రీన్ స్కిల్లింగ్‌లో 1యం1బి పతాకధారిగా మారినందుకు మేము గర్విస్తున్నాము." తెలంగాణ ప్రభుత్వ ఐటీ,ఈ%డ%సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ, "ఈ గ్రాండ్ ఫినాలేతో మేము 1యం1బి గ్రీన్ స్కిల్స్ అకాడమీ యొక్క మొదటి ఎడిషన్‌ను ముగిస్తున్నందున, గ్రీన్ స్కిల్స్ మరియు సుస్థిరతను స్వీకరించడంలో మా యువత యొక్క అద్భుతమైన విజయాలను మేము జరుపుకుంటాము. ఈ కార్యక్రమం వారి తెలివితేటలను ప్రదర్శించడమే కాకుండా, తెలంగాణా మరియు అంతకు మించిన స్థిరమైన భవిష్యత్తును రూపొందించడంలో కీలకమైన వారి అంకితభావం మరియు వినూత్న స్ఫూర్తికి నేను ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను.

## ఎల్బీనగర్ జంక్షన్‌లో సమస్యలను పరిశీలించిన జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ తో కలిసి లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మంగళవారం ఎల్.బి. నగర్‌లో నెలకొన్న కొన్ని సమస్యల పరిష్కారం మరియు పనులు పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించే విధంగా పరిశీలించారు. ప్రధానంగా ఎల్.బి. నగర్ జంక్షన్‌లో ఒక సక్రమమైన ట్రాఫిక్ వ్యవస్థతో మెరుగుదల,

సిఎం రోడ్ వైపు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు రెండు గేట్లను స్థాపించడం, మరియు పిల్లల భద్రత కొరకు సిమెంట్ కాంక్రీట్ రోడ్డును నిర్మించడం,మెట్రో సమీపంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు వాల్ టు వాల్ సక్రమమైన రోడ్డును నిర్మించడం మరియు బోలార్డ్స్‌ను ఒక వైపుగా ఫిక్స్ చేయడం, ప్రజా అవసరాలను గుర్తించి ఎల్.బి. నగర్ జంక్షన్ చుట్టూ నాలుగు వైపులలో మరుగుదొడ్లు నిర్మించడం, ఎల్.బి. నగర్ ఎక్స్ రోడ్స్ వద్ద ఉన్న టింబర్ డిపో ఎదురుగా ఉన్న వినియోగం లేని గ్రిల్డ్ కాంప్లెక్స్‌ను తొలగించి జంక్షన్‌ను ఏర్పాటు చేయడం వంటి పనులను పరిగణలోకి తీసుకున్నారు. పిలిచిన వెంటనే సందర్శనకు వచ్చిన జోనల్ కమిషనర్ మరియు ఆయన బృంద సభ్యులకు కార్పొరేటర్ ధర్పల్లి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పనులు సకాలంలో పూర్తి కావాలని ఆయన కోరారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

- కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ యాదగిరి నగర్ కాలనీలో లో త్వరలో ప్రారంభం కానున్న సిసి రోడ్ ను కాలనీ వాసులు అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతున్నది .సిసి రోడ్లు మరియు డివిజన్ సమస్యల పై స్పష్టమైన అవగాహన ఉందని సమస్యలను అధిగమించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రాజు,దుర్గ భవాని నగర్ కాలనీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కాలనీ వైస్ ప్రెసిడెంట్ వెంకట్, యాదగిరి నగర్ కాలనీ వాసులు టి.కృష్ణ, ఎం. ప్రభాకర్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, సుమిత్ సింగ్, అరుణ్, వినోద్ మరియు కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రోత్ బూస్టింగ్ సొల్యూషన్స్‌ను ఆవిష్కరించిన మోడిఫై




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఫిన్ టెక్ రంగంలో దూసుకుపోతున్న మోడిఫై మరో ముందడుగేసింది. ఫార్మా రంగంలో చిన్న, మధ్య తరహా సంస్థలకు ఉపయోగపడే గ్రోత్ బూస్టింగ్ సొల్యూషన్స్ ను అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్ లో జరుగుతున్న 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ లో దీన్ని ఆవిష్కరించి, ప్రదర్శించింది. మేకిన్ ఇండియాలో భాగంగా గ్రోత్ బూస్టింగ్ సొల్యూషన్స్ ను మోడిఫై తీసుకొచ్చింది. ఫార్మా ఎస్ ఎంఈలను డిజిటల్ ఫైనాన్షియల్ టూల్స్ తో ఎక్విప్ చేసేందుకు.. నగదు ప్రవాహాన్ని ఆప్టిమైజ్ చేసేందుకు ఇవి ఉపయోగపడతాయి.భారతీయ ఔషధ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ విభాగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఇండస్ట్రీగా పేరు తెచ్చుకుంది. అద్భుతమైన మౌలిక సదుపాయాలు, ఔషధ తయారీ సామర్థ్యంతో ఇండస్ట్రీలో బలమైన ముద్ర వేసుకుంది. గ్లోబల్ డిమాండ్ కు అనుగుణంగా 50 శాతం వ్యాక్సిన్లు, జెనరిక్ మెడిసిన్లు ఇక్కడి నుంచే ఇతర దేశాలకు ఎగుమతవడం విశేషం. 2024 చివరినాటికి భారతీయ ఫార్మా రంగం 65 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. 2030 నాటికి అది 130 బిలియన్ డాలర్లకు చేరే అవకాశముంది.కాగా, ఫార్మా రంగంలో ఎంఎస్ఎంఈ, ఎస్ ఎంఈలకు ఎదురయ్యే సవాళ్లను అర్థం చేసుకుని వాటికి వినూత్న ఆర్థిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేస్తున్నామని మోడిఫై ఇండియా కంట్రీ హెడ్ సచిన్ నిగమ్ తెలిపారు. భారతీయ ఫార్మా ఎస్ ఎంఈల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ట్రాన్స్ ఫార్మేటివ్ ఫైనాన్స్ సొల్యూషన్ లను అందిస్తున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్ లో అభివృద్ధి చెందడానికి అవసరమైన వనరులతో వాటిని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

## ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి సేవలు మరువలేనివి

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ - బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డిని,ఎస్జిటి లను ఘనంగా సత్కరించిన కార్పొరేటర్ రాగం





కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు అనంత రెడ్డి, ఎస్ జి టి యాదగిరి బుధ వారం బదిలీ అయ్యారు. ఈ సంద ర్భంగా శేరిలిం గంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎమ్ఈఓ వెంకటయ్య లతో కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. వారు నిర్వహించిన విధులలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారిని ఉన్నతమైన స్థాయికి ఎదిగేలా కృషి చేశారన్నారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అన్నారు..అనంతరం ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి మాట్లాడుతూ..పాఠశాల,విద్యార్థుల భవిష్యత్తు కొరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అహర్నిశలు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమాదేవి,మాజీ ఫ్లోర్ లీడర్ రామస్వామి, రవి యాదవ్, రాము, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల గుర్తింపు కార్డుల కోసం వేలి ముద్ర ధృవీకరణ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలి



సైఫాబాద్,మేజర్ న్యూస్ : కార్మికుల ప్రభుత్వ గుర్తింపు కార్డుల కోసం వేలి ముద్ర ధృవీకరణ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలనీ తెలంగాణ భావన నిర్మాణ కార్మిక సంఘం (ఏ.ఐ.టీ. యూ. సి) హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చెట్టు కింద శ్రీనివాస్ డిమాండ్ చేశారు.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వేలిముద్ర విధానాన్ని రద్దు చేయాలని సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఒ సి స్టాఫ్ వేర్ ను రెన్యువల్ చేసే సమయంలో మీ సేవ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఓటిపి వేలిముద్ర విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని. ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి కార్మిక అడ్డావద్ద 5రూపాయల భోజనం కౌంటర్ లను ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని , హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ లకు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్. కాప్రా డివిజన్ పరిధిలోని సైనిక్ పూరి కాలనీ పార్కు లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ 60లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయి అని ప్రకృతిని కాపాడుటకు బాధ్యతతో మొక్కలు నాటి, వాటిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ ముకుంద రెడ్డి ,కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి,, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆజంపూర్ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే బల్లాల



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఆజంపుర డివిజన్లోని కలదేర కాలనీలో మంగళవారం మలక్పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే జనాబ్ అహ్మద్ బిన్ బల్లాల పాఠశాల విద్యా బాసం కోసం నూతన భవన నిర్మాణ ప్రతిపాదన కోసం కాలదెర లోని ప్రభుత్వ నివాసం గృహాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆజంపుర డివిజన్ కార్పొరేటర్ షేక్ మొహీముద్దీన్ ఏఈ అధికారులు మరియు ఎంఐఎం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా

### వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మొక్కలు నాటడమంటే భవిష్యత్తు తరాలకు మంచి భరోసా ఇవ్వడమేనని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ వంశీ కృష్ణ,శేరిలింగంపల్లి జోన్ యుబిడి డైరెక్టర్ అనిల్ లతో కలిసి చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మొక్కలు నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం మొక్కలు నాటుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యుబిడి మేనేజర్లు సమీరా ,విక్రమ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, గోపి,%నా%.వెంకటేష్,అక్బర్ ఖాన్ గుడ్ల ధనలక్ష్మి, వరలక్ష్మి , నరేందర్ బల్లా, యూసఫ్,హుసేన్ ,ఎల్లమయ్య,రాహుల్,సందీప్,దీక్షిత్, అవనాష్ ,ఉదయ్,వెంకటేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

▶▶ జిహెచ్ఎంసిలోని పబ్లిక్ టాయిలెట్లన్నింటి నీ వినియోగంలోకి తీసుకురావాలి

▶▶ టౌన్ ప్లానింగ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సమర్థవంతంగా పని చేయాలన్న కమిషనర్ ఆమ్రపాలి కాట





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులకు సూచించారు.

మంగళవారం బుద్ధా భవన్ లో రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఫైనాన్స్ విభాగాల అధికారులతో కమీషనర్ ఆయా విభాగాల అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి లో చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు , ఆదాయ పెంపు కు ప్రణాళిక చేపట్టిన జి ఏ యస్ సర్వేను నిర్ణీత వ్యవధి లో పూర్తి చేయాలన్నారు.

టౌన్ ప్లానింగ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్ర పరిధిలో సమర్థవంతంగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

జివిపిల ఎలిమినేషన్ ఏ విధంగా చేయాలన్న దానిపై, నాలాల వరద నీరు నిలువ కుండా ఫ్లోటింగ్ మెటీరియల్ వెను వెంటనే తొలగించే విషయాలపై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ సవ్యంగా జరగాలని, జిహెచ్ఎంసి లో గల అన్ని పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. స్వచ్ఛ ఆటో లు నిర్దేశించిన ప్రకారం గా ఇంటింటి నుండి చెత్త సేకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్, గీత రాధిక, అకౌంట్ ఎగ్జామినర్ వేంకటేశ్వర రెడ్డి, ట్యాక్స్ వాల్యుయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు, ఆటస్థలాలకు నిలయం ఎల్బీనగర్

▶▶ నియోజకవర్గంలో మరో ఆయిదు ఆటస్థలాలు త్వరలోనే అందుబాటులోకి

▶▶ ఇన్‌లైన్ హాకీ డెవలప్‌మెంట్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన ఇన్‌లైన్ హాకీ డెవలప్‌మెంట్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రింక్ గ్రౌండ్‌కి కావాల్సిన సదుపాయాలు ఒక సంవత్సరంలో పూర్తి చేస్తానన్నారు. ఇట్టి గ్రౌండ్‌నందు ఆడిన క్రీడాకారులు ఇతర దేశాల్లో కూడా ఆడడానికి సెలక్ట్ కావడం గర్వించ దగిన విషయమన్నారు. 8సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ఇట్టి గ్రౌండ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో మరో ఐదు గ్రౌండ్స్ కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గతంలో ఫేస్ -4 నందు గ్రౌండ్ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో నాగార్జున గ్రౌండ్, డిపిఎస్ స్కూల్ పక్కన ఉన్న గ్రౌండ్, శివాజీ గ్రౌండ్, గాయత్రి గ్రౌండ్, ఎస్కెడినగర్ గ్రౌండ్‌లలో పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న పార్కులు, స్విమ్మింగ్ పూల్స్ మరెక్కడా లేవన్నారు. వరల్డ్ స్కేటింగ్ గేమ్స్ ఇండియా టీమ్‌కు ఎంపికైన తెలంగాణ హాకీ స్కాటర్స్ టంగుటూరి నందిత, సీనియర్ విమెన్ కావ్య, గోల్‌కీపర్ జూనియర్ గర్ల్స్ ఎస్. తేజస్విని, జూనియర్ గర్ల్స్ మోహిత్ ప్రణవ్, జూనియర్ బాయ్స్ కొండ శ్రీపత్, జూనియర్ బాయ్స్ సాయి చంద్ర గోలిలను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం స్కేటింగ్ అసోసియేషన్ ప్రసిడెంట్ రాజగోపాల్, సెక్రటరీ రామక్రిష్ణ, అర్జున అవార్డీ అనూప్, నేషనల్ కోచ్ సత్యం, వనస్థలిపురం రింక్ కోచ్ శ్రీనివాస్, ఇండియన్ టీమ్ కోచ్ నికోల లను నిర్వాహకులు సన్మానించారు.

# నేటి నుంచి హెూటల్ తాజ్ కృష్ణలో సూత్రా ఎగ్జిబిషన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : రానున్న రాఖీ టీజ్ సీజన్ సందర్భంగా సూత్రా ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి రెండు రోజులు పాటు సూత్ర ప్రదర్శన మరియు అమ్మకాల ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ అధిపతి ఉమేష్ తెలిపారు. రాఖీ తీజ్ ప్రత్యేక సూత్ర ప్రదర్శనను జూలై 10 నుండి 12వ తేదీ వరకు బంజారాహిల్స్, హెూటల్ తాజ్ కృష్ణలో నిర్వహిస్తున్నామన్నారు. సంస్కృతి సంప్రదాయతలు, ఆధునిక ఫ్యాషన్లు ప్రతిబింబించు వస్త్ర సముదాయాలు ప్రదర్శిస్తున్నట్టు చెప్పారు. రాఖీ తీజ్ కొరకు ప్రత్యేకమైన ఫ్యాషన్ దుస్తులు, పండుగ దుస్తులు, ప్రత్యేక సేకరణలు , డిజైనర్ దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు వంటివి ఎన్నెన్నో సూత్రా ఉత్తేజకరమైన ఈ షాపింగ్ మహెూత్సవంలో ప్రదర్శిస్తుందన్నారు. తమ పేరొందిన లైఫ్ స్టయిల్ మరియు ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సరికొత్త శ్రేణుల దుస్తులను హైదరాబాద్ నగర ఫ్యాషన్ అభిలాషులు కోసం అందిస్తున్నామన్నారు. సూత్రా ఒక పేరొందిన ఫ్యాషన్, స్టయిల్ గ్లామరుకు చెందిన ప్రత్యేక తరహా ఎగ్జిబిషన్ అని, సుత్రాలో షాపింగ్ చేయటం ఒక ప్రత్యేక ఫ్యాషన్ లైఫ్ స్టయిల్ షాపింగ్ అనుభూతిని కలిగిస్తుందన్నారు.

సూత్రా యొక్క స్పెషల్ 'రాఖీ తీజ్' "సూత్ర ఎగ్జిబిషన్" హెూటల్ తాజ్ కృష్ణలో ఈ మూడు రోజులు ఉదయం 10 నుండి రాత్రి 9 వరకు ఉంటుందన్నారు. మంచి డిజైనింగ్, ఫ్యాషన్ యాక్సెసరీస్, గృహ అలంకరణ సామగ్రి, ఫర్నిషింగ్, కానుకలు , కళాఖండాలు వంటి అనేక సంస్థలతో సూత్రా కలసి నిర్వహిస్తూ, వందలాది టాప్ డిజైనింగ్ లైఫ్ స్టైల్ ఐడియాలను



అందిస్తుందన్నారు. అన్మోల్ జ్యువెల్స్, స్వయంవర్, ఓరట్, ఆరంభ్ కోల్‌కతా, బాబీ క్రియేషన్ , సిమ్రాన్ దామ్రా, క్రియేటివ్ హబ్ , ముంబై కోచర్, హెూమ్ కంఫర్ట్, శ్రీదా చీరలు, ఫ్యాన్సీ కుర్తీ, బృందా, మీ గ్లామ్ వరల్డ్, లాబెల్లాజ్, అస్సాం చేనేత తదితర సంస్థలు ఈ సూత్ర ఎగ్జిబిషన్లో పాల్గొంటున్నట్టు చెప్పారు.

# సమస్యల ప్రస్థావన.. సత్వర పరిష్కారానికై ఎమ్మెల్యే వినతి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పెండింగ్ పనులను సకాలంలో పూర్తిచేయాలని, సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని, ప్రొటోకాల్ పాటించకపోతే సహించేది లేదని, వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై సత్వరం స్పందించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి కోరారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి జోనల్ కమీషనర్ కార్యాలయంలో అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్పల్లి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో నెలకొనే సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చెరువులు, కుంటలలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడం ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలాలలో పేరుకుపోయిన చెత్తా చెదారాలు మట్టిని తొలగించడం ద్వారా నాలాలు పొంగిపొర్ల కుండా మురుగునీరు పరిసర కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హాయాంలో సుమారు వందకోట్ల రూపాయలకు పైగా నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను మొదలుపెట్టడం జరిగిందన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ పనులను పూర్తిచేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటంతో పాటు ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు సిద్ధమని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. కూకట్పల్లి, మూసాపేట సర్కిళ్లకు చెందిన అధికారులు ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేసి కొత్తగా సమర్థవంతమైన అధికారులను నియమించాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రోటోకాల్ విషయంలో ఏ చిన్న లోటుపాట్లకు తావులేకుండా చూడాలని జోనల్ కమీషనర్ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజా ప్రతినిధుల విషయంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఓల్డ్బోయిన్పల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసాపేట, అల్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్బీకాలనీ, కూకట్పల్లి డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్లు ముద్దం నర్సింహ్మయాదవ్, ఆవుల రవీందర్రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, సబీహా గౌసుద్దీన్, పగుడాల శిరీషాబాబురావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణరావులు అందించిన వినతి పత్రాలను జోనల్ కమీషనర్ కు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కార్పొరేటర్లు సూచించిన స్థానిక సమస్యల పరిస్కారం కోసం నిధులను వెచ్చించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

# రవీందర్ నగర్‌లో అధికారులు కూల్చివేసిన నిర్మాణాన్ని మళ్లీ నిర్మిస్తున్న నిర్మాణదారుడు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా స్థానికుల ఫిర్యాదుల మేరకు రవీందర్ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై పట్టణప్రణాళిక విభాగం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కూల్చివేతలు నిర్వహించారు. అయితే కొందరు నిర్మాణదారులు అధికారులు వెళ్లిన తరువాత రెండు రోజులకే అధికారులు కూల్చివేసిన నిర్మాణాలను మళ్లీ నిర్మిస్తున్నారని స్తానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఉన్నతాధికారులు మళ్లీ అక్రమ నిర్మాణాలపైన నిర్మాణదారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో బార్బెక్యూ నేషన్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ క్యాజువల్ డైనింగ్ రెస్టారెంట్ చైన్ బార్బెక్యూ నేషన్ హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో సత్వ గ్రూప్స్‌లో మంగళవారం ప్రారంభమైంది. ఇది ప్రత్యేక లైవ్ గ్రిల్ అనుభవానికి ప్రసిద్ధి చెందినది. ఈ సందర్భంగా బార్బెక్యూ నేషన్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మిస్టర్ మన్సూర్ మెమన్ మాట్లాడుతూ హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఇది 13వ బఫెట్ రెస్టారెంట్ అన్నారు. భోజన ప్రియులను శాకాహారం, మాంసాహారం, కబాబ్‌లు, గ్రిల్డ్ డిలైట్‌ల శ్రేణి సంతృప్తిపర్చనుందని తెలిపారు. మాంసాహారుల కోసం ప్రసిద్ధ స్టార్టర్స్ అయిన సింగోరి చికెన్ టిక్కా, ధనారి ఫిష్ టిక్కా, సోయా చిల్లీ ప్రాన్స్, తందూరి టాంగ్రి, చికెన్ సీక్ కబాబ్, అమెరికన్ ఫ్రైడ్ చికెన్ కలవన్నారు. డెజర్ట్ విభాగంలో మూంగ్ దాల్ హల్వా, గులాబ్ జామూన్, కేసరియా ఫిర్ని, ట్రిఫిల్ పుడ్డింగ్, ఫ్రూట్స్ క్యూబ్ మొదలైనవి ఉన్నాయన్నారు. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలోని వైబ్రెంట్ కమ్యూనిటీకి బార్బెక్యూ నేషన్‌ను పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మా లక్ష్యం రుచికరమైన ఆహారాన్ని అందించడం అన్నారు.బార్బెక్యూ నేషన్ గురించి బార్బెక్యూ నేషన్ భారతీయ ఎఫ్%డ%బీ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది. భారతదేశంలో లైవ్ ఆన్-ది-టేబుల్ గ్రిల్లింగ్, బఫే డైనింగ్ అనే కాన్సెప్ట్‌తో 'డీఐవై' వంటకాలను పరిచయం చేయడానికి ప్రసిద్ధి చెందింది. 2006లో ముంబైలో ప్రారంభమైంది. గత 18 సంవత్సరాలలో బార్బెక్యూ నేషన్ భారతదేశం, విదేశాలలో 194 అవుట్‌లెట్‌లతో 85 నగరాలలో విస్తరించి ఉంది. రెస్టారెంట్ చైన్ ఇంటరాక్టివ్ లైవ్ కౌంటర్‌లు, వివిధ రకాల కుల్ఫీలు, 'బార్బెక్యూ-ఇన్-ఎ-బాక్స్' అని పిలిచే ఒక ప్రత్యేకమైన డెలివరీ పోర్ట్‌ఫోలియోను పరిచయం చేసింది.

# శ్రీజగన్నాథ్ నర్సింగ్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రఘు ద్వివేది



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్:శ్రీజగన్నాథ్ రథోత్సవాన్ని పురస్కరించుకుని సిటీ కాలేజీ ముస్లింజంగ్ బ్రిడ్జిను అనుకుని ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ జగన్నాథ్ నర్సింగ్ దేవాయంలో మఠ నిర్వాహకులు రఘు ద్వివేది మహరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఇక్కడి మఠానికి విచ్చేసి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహరాజ్ రఘు ద్వివేది మహరాజ్ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

# చెరువులు స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని వినతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజేందర్ రెడ్డిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని కుత్బుల్లాపూర్, మూసాపేట్ మండలాల పరిధిలోని మూసాపేట్, గాజులరామారం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువును అలాగే హిందూ, ముస్లిం స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని కోరారు. భూకబ్జాలపై సమగ్ర దర్యాప్తు చేసి, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. దానికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ మున్సిల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి క్రిష్ణా గౌడ్, రషీద్ పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ వరకాల యాదగిరిని ఘనంగా సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్... ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



చార్మినార్, మేజర్ న్యూస్:హెచ్ యూ జె ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన వరకాల యాదగిరిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మీడియా అకాడమి చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మెన్ దేవులపల్లి అమర్, నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ, జాతీయ నాయకులు కల్లూరి సత్యనారాయణ హైద్రాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్, కార్యదర్శి షౌకత్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# నేడే వన మహోత్సవ కార్యక్రమం

కాప్రా, మేజర్ న్యూస్ . మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమల నగర్ కాలనీలో బుధవారం ఉదయం వన మహోత్సవ కార్యక్రమం ,అనంతరం ఎన్టీఆర్ నగర్ రైల్వే ట్రాక్ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, అన్నపూర్ణ కాలనీ పంచముఖ హనుమాన్ దేవాలయం దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేయనున్నారని , డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ తెలిపారు. అధికారులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# రుషిల్ డెకర్ లిమిటెడ్. బోర్డ్ 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ కోసం ఆగస్టు 09ని రికార్డ్ డేట్‌గా నిర్ణయం..

సోమాజిగూడ/మేజర్ న్యూస్:లామినేట్‌లు మరియు ప్లైవుడ్ తయారీలో ప్రముఖమైన పేరు రుషీల్ డెకర్ లిమిటెడ్, దాని బోర్డు తన 1:10 స్టాక్ స్ప్లిట్‌కు ఆగస్టు 09, 2024ని రికార్డ్ డేట్‌గా నిర్ణయించినట్లు ప్రకటించింది. ఇటీవల, బోర్డ్ 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్‌ను ఆమోదించింది, అనగా రూ. ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేర్ యొక్క సబ్-డివిజన్/స్ప్లిట్. %=వ% ముఖ విలువ కలిగిన 10 నుండి 10 ఈక్విటీ షేర్లు. 1. ముందుగా, కంపెనీ దక్షిణ అమెరికాలో తన వ్యూహాత్మక విస్తరణను ప్రకటించింది. ఎగుమతులు ఇప్పటికే 50 దేశాలకు చేరుకోవడంతో, రుషిల్ డెకర్ ప్రపంచవ్యాప్తంగా ఎం.డి.ఎఫ్ కోసం అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటిగా ప్రవేశించడానికి సిద్ధంగా ఉంది. ఇంటర్‌జమ్ బొగోటా సందర్భంగా, రుషీల్ డెకర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్. రుషిల్ ఠక్కర్ బహుళ-బిలియన్ డాలర్ల గ్లోబల్ వుడ్ ప్యానెల్ మార్కెట్‌తో అభివృద్ధి చెందడంపై ఆశాభావం మరియు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్‌జమ్ బొగోటా అనేది ఫర్నీచర్ మరియు వుడ్ టెక్నాలజీ కోసం అంతర్జాతీయ పరిశ్రమల ప్రదర్శన, ఇది మే 14 మరియు 17 మధ్య దక్షిణ అమెరికాలోని కొలంబియాలో నిర్వహించబడుతుంది. భారతదేశంలో ఎం.డి.ఎఫ్ తయారీలో అగ్రగామిగా, రుషీల్ డెకర్ దక్షిణ అమెరికాలో అధిక డిమాండ్‌ను తీర్చడానికి బాగా అమర్చబడి ఉంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024 జనవరి నుండి మార్చి త్రైమాసికంలో కంపెనీ ఇటీవల 9% వృద్ధిని నమోదు చేసిందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు.

# అభినందన..



రవీంద్ర భారతిలో రామా చారి బాల పరిమళం లో బాలలను అభినందించిన డాక్టర్.కేవీ రమణా చారి తదితరులు/ముషీరాబాద్ రవీంద్ర భారతి మేజర్ న్యూస్